విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily





సంపుటి: 03 సంచిక: 77 ఎడిటర్: చింతమనేని అనిల్ కుమార్ శుక్రవారం ఆగస్టు - 08-2025 పేజీలు: 8 వెల: రూ. 3/-

Published from Visakhapatnam, Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati kurnool, Nandyal, Hyderabad, Anantapur,




## విభజన హామీల అగచాట్లు

11 ఏళ్లు గడిచినా 'అక్కడి' నుంచే పాలన!"

రెండు కీలక కార్యాలయాలు లేక ప్రజల ఇక్కట్లు

జనగణన కార్యాలయం 'హైదరాబాద్' నుంచే ఆదేశాలు

ఆధార్ సమస్యలకు 'అవస్థలే'

రాజధాని లేకపోవడమే శాపమా?

*కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఏపీకి తరలించాలనే హామీ కూడా గాలికొదిలేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 11 ఏళ్లు గడుస్తున్నా, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏపీవైపు కన్నెత్తి చూడడం లేదు. దీనికి ప్రధాన కారణం, రాష్ట్రానికి స్పష్టమైన రాజధాని లేకపోవడమేనని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాలనాపరమైన స్థిరత్వం లేకపోవడంతో పెట్టుబడులతో పాటు, ప్రభుత్వ సంస్థలు కూడా తరలిరావడానికి వెనకాడుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ఈ కీలకమైన సమస్యల పరిష్కారానికి రాజకీయ నాయకుల మధ్య సమన్వయం లోపించడం, ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం విభజన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.*

**అమరావతి ఆగస్టు 07 పెన్ సత్తా:** రాష్ట్ర విభజన జరిగి దశాబ్దానికి పైగా గడిచినా, విభజన హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. రాజకీయ నాయకుల మధ్య విభేదాలు, ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఏపీకి రావాల్సిన రెండు కీలక ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికీ హైదరాబాద్ నుంచే పనిచేస్తుండడం ఈ సమస్యకు నిదర్శనం. ప్రజలు ఏ చిన్న సమస్య వచ్చినా హైదరాబాద్‌లోని కార్యాలయాలకు పరుగులు పెట్టాల్సిన దుస్థితి కొనసాగుతోంది.

**జనగణన కార్యాలయం: అక్కడి నుంచే పర్యవేక్షణ**

రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా జనాభా గణన చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. అయితే, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన జనాభా లెక్కల సేకరణ కార్యాలయం ఇంకా తెలంగాణ నుంచే పనిచేస్తోంది. జూలై 16న కేంద్ర హోం శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌లో, ఏపీ జనగణన ఆపరేషన్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి నివాస్‌ను

మిగతా 2లో

## రైతుల సంక్షేమమే ముఖ్యం

**భారత్–అమెరికా మధ్య వాణిజ్య వివాదం**

**అమెరికా సుంకాలపై భారత్ గట్టి సమాధానం**

**'రైతుల ప్రయోజనాలకు రాజీపడే ప్రసక్తే లేదు'**

**శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ జయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ**

2



## కోనసీమలో మద్యం చిచ్చు

**మామూళ్ల వేధింపులపై దుకాణదారుల నిరసన,**

**లంచాల వేధింపులు తట్టుకోలేక హైడ్రామా**

**ఎక్సైజ్ అధికారులపై మద్యం వ్యాపారుల ఆరోపణలు**

**బెల్ట్‌షాపులపై దాడులే అసలు కారణమంటున్న అధికారులు**

**నిరాధార ఆరోపణలంటూ ఎక్సైజ్ శాఖ కొట్టివేత**



**కాకినాడ, ఆగస్టు 7 పెన్ సత్తా:** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం దుకాణదారులు, అబ్కారీ (ఎక్సైజ్) శాఖ మధ్య జరుగుతున్న పోరాటం ఇప్పుడు ఉత్కంఠగా మారింది. అధికారుల వేధింపులు, లంచాల డిమాండ్ తట్టుకోలేక షాపులకు తాళాలు వేసి నిరసనకు దిగడం జిల్లాలో సంచలనం సృష్టించింది. ఇది కేవలం ఒక చిన్న వివాదం కాదని, దీని వెనుక పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**లంచాల వేధింపులు తట్టుకోలేక హైడ్రామా**

జిల్లా కేంద్రమైన అమలాపురంలో కోనసీమలో మద్యం చిచ్చు మద్యం దుకాణాల యజమానులు

మిగతా 2లో

## ఓట్ల చోరీపై ఆధారాలు...ఆరోపణలు

**బెంగళూరులో లక్ష ఓట్లు చోరీ**

**మహదేవపుర నియోజకవర్గంలో భారీ స్కామ్**

**ఈసీని కీలుబొమ్మగా మార్చి భారీ రిగ్గింగ్**

**డిజిటల్ డేటా ఇవ్వకపోవడంపై అనుమానాలు**

**కాంగ్రెస్ నేత రాహుల్ సంచలన ఆరోపణలు**





**ఢిల్లీ ఆగస్టు 07:** దేశంలో ఎన్నికల నిర్వహణకు అత్యున్నత సంస్థ అయిన ఎన్నికల సంఘం (ఇసి) పై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. కర్ణాటకలోని బెంగుళూరు సెంట్రల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, ఇది బిజెపి కుట్రలో భాగమని ఆయన గురువారం ప్రత్యేకంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ కేవలం బెంగుళూరు సెంట్రల్ పార్లమెంటరీ నియోజకవర్గం, అందులోనూ మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన ఓట్ల చోరీ గురించి వివరించారు. ఈ నియోజకవర్గంలో మొత్తం ఆరున్నర లక్షల ఓట్లు ఉండగా, వాటిలో లక్షకు పైగా ఓట్లు చోరీ అయ్యాయని ఆయన ఆరోపించారు. దీనిని ఆయన 'మహాదేవపుర ఓట్ల సర్జికల్ దాడి'గా అభివర్ణించారు.

నకిలీ ఓటర్ల సృష్టి

1 లక్షకు పైగా ఓట్ల చోరీ: కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేలో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయని రాహుల్ తెలిపారు.

11,965 నకిలీ ఓట్లు: ఓటర్ల జాబితాలో

మిగతా 2లో

## గ్రీన్ బిల్డింగ్స్‌కు భారీ రాయితీలు

**ఇంపాక్ట్ ఫీజులో 20% వరకు డిస్కౌంట్**

**హరిత భవనాలకు సీఎం ప్రాధాన్యత**

**పర్మిట్, డెవలప్‌మెంట్ ఛార్జీలతో పాటు ఇంపాక్ట్ ఫీజులోనూ రాయితీలు.**

**అమరావతి, మెట్రో ప్రాజెక్టుల నిర్మాణాల్లో తప్పనిసరిగా గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలు**

**పురపాలకశాఖ మంత్రి నారాయణ**

2



ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ బిల్డింగ్స్ (హరిత భవనాల) నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కీలక రాయితీలు ప్రకటించింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నిర్వహించిన 'గ్రీన్ ఆంధ్ర సమ్మిట్-2025' లో పాల్గొన్న రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ ఈ వివరాలు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీ, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తెలిపారు.

## నేతన్నల జీవితాల్లో వెలుగులు

**ఏటా రూ. 25,000తో 'నేతన్న భరోసా'**

**చేనేతలకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**ఉచిత విద్యుత్, జీఎస్టీ మినహాయింపు,**

**హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు**

**ఆదాయం రెట్టింపు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**సీఎం చంద్రబాబు నాయుడు**



మంగళగిరి ఆగస్టు 07: ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన వేడుకల్లో ఆయన కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినప్పటికీ, చేనేతలకు ఏటా రూ. 25,000 అందించే 'నేతన్న భరోసా' పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఇది చేనేతల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న సబ్సిడీలను కొనసాగిస్తూనే ఈ కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

చేనేతల కోసం కీలక పథకాలు

ఉచిత విద్యుత్: చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 189.62 కోట్లు ఖర్చు చేయనుంది.

జీఎస్టీ మినహాయింపు: చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని

మిగతా 2లో

## చట్టాన్ని అతిక్రమించొద్దు

**చట్ట పరిధిలోనే పనిచేయాలి**

**నమోదైన కేసుల్లో 10 %శిక్షలు కూడా పడడం లేదు**

**ఈడీపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**



2

## చట్టాన్ని అతిక్రమించొద్దు..

న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) చట్టాన్ని అతిక్రమించరాదని, చట్టంలోని నాలుగు గోడలకే పరిమితం కావాలని సుప్రీంకోర్టు గురువారం హితవు చెప్పింది. ఈడీ దర్యాప్తు చేసిన కేసులలో పడుతున్న శిక్షల సంఖ్య 10% కన్నా తక్కువగా ఉండడం పట్ల కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈడీ ప్రతిష్టపైనా తాము ఆందోళన చెందుతున్నామని వ్యాఖ్యానించింది. పీఎంఎల్‌ఏ కింద ఈడీకి గల అరెస్టు అధికారాలను సమర్థిస్తూ 2022లో ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. గడచిన ఐదేండ్లలో ఈడీ నమోదు చేసిన 5,000 కేసులలో శిక్షలు మాత్రం 10 శాతం లోపే ఉన్నాయని, ఐదు నుంచి ఆరేళ్లు జుడిషియల్ కస్టడీలో ఉన్న తర్వాత నిందితులను నిర్దోషిగా విడిచిపెడితే అందుకు ఎవరు మూల్యం చెల్లించాలని ప్రశ్నించింది.

## గ్రీన్ బిల్డింగ్స్‌కు భారీ రాయితీలు

అమరావతి ఆగస్టు 07: ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ బిల్డింగ్స్ (హరిత భవనాల) నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కీలక రాయితీలు ప్రకటించింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నిర్వహించిన 'గ్రీన్ ఆంధ్ర సమ్మిట్-2025' లో పాల్గొన్న రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ ఈ వివరాలు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీ, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తెలిపారు.ఐజీబీసీ ఇచ్చే గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్ ఆధారంగా కొత్త రాయితీలు వర్తిస్తాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. సిల్వర్ రేటింగ్ ఉన్న భవనాలకు ఇంపాక్ట్ ఫీజులో 10%, గోల్డ్ రేటింగ్ భవనాలకు 15%, అత్యుత్తమమైన ప్లాటినం రేటింగ్ భవనాలకు 20% డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే గ్రీన్ బిల్డింగ్‌లకు పర్మిట్ ఫీజులో 20% రాయితీ, అలాగే డెవలప్‌మెంట్ ఛార్జీలను నాలుగు వాయిదాల్లో చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు.రాజధాని అమరావతిలో నిర్మించే ప్రతి భవనం తప్పనిసరిగా హరిత భవనంగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి తెలిపారు. దీనివల్ల పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు సుస్థిరమైన జీవనాన్ని అందించవచ్చని చెప్పారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులలో నిర్మించే ప్రతి రైల్వే స్టేషన్ కూడా గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలను పాటించేలా మెట్రో కార్పొరేషన్ ఐజీబీసీతో ఒప్పందం చేసుకుందని తెలిపారు. అంతేకాకుండా, విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించే కొత్త పది భవనాలకు సైతం గ్రీన్ బిల్డింగ్ రేటింగ్ కోసం ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు.గ్రీన్ బిల్డింగ్స్ వల్ల పర్యావరణంతో పాటు ప్రజలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. ఇంధన వనరుల ఆదా, నీటి సంరక్షణ, తక్కువ వ్యర్థాల ఉత్పత్తి వంటి అంశాలు పర్యావరణానికి మేలు చేస్తాయని చెప్పారు. అలాగే, ఈ భవనాల్లో స్వచ్ఛమైన గాలి, వెలుతురు లభించడం వల్ల నివాసితుల ఆరోగ్యం, శ్రేయస్సు మెరుగుపడతాయని వివరించారు. ఈ సదస్సులో ఐజీబీసీ రేటింగ్ పొందిన సంస్థలను ఘనంగా సత్కరించారు.

## చేనేతల జీవితాల్లో కొత్త వెలుగులు:

మినహాయించారు. దీనివల్ల రూ. 15 కోట్ల భారం పడుతున్నప్పటికీ, చేనేతలను ఆదుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు.

**త్రిఫ్ట్ పథకం:** చేనేతలకు ఉపయోగపడే త్రిఫ్ట్ పథకానికి ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేసింది.

హ్యాండ్లూమ్ మ్యూజియం: అమరావతిలో చేనేత కళా వైభవాన్ని చాటిచెప్పేలా ఒక హ్యాండ్లూమ్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

**చేనేతల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది**

మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, చేనేతల ఆదాయం పెంపుపై తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఆలోచన చేసిందని గుర్తు చేశారు. యువగళం పాదయాత్రలో చేనేతల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చానని, ఇప్పుడు వాటిని అమలు చేస్తున్నామని చెప్పారు. చేనేతలకు అండగా ఉంటూనే, స్వర్ణకారులకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మంగళగిరిలో 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్' నడుస్తోందని, ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరిస్తామని చెప్పారు. చేనేతల అభ్యున్నతి కోసం కృషి చేసిన ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా సీఎంను కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ చేనేత ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించి, డిజైనర్లతో మాట్లాడారు. చేనేత ఉత్పత్తులను కేవలం సెలబ్రిటీలకే కాకుండా, సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చేనేత ఉత్పత్తులన్నింటినీ ఒకే చోటికి తీసుకువచ్చి, సమగ్రమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

## "విభజన హామీల అగచాట్లు

నియమించినా, ఆయన హైదరాబాద్ కేంద్రంగానే పనిచేయాలని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. జనాభా గణన వంటి కీలకమైన ప్రక్రియ మరో రాష్ట్రం నుంచి పర్యవేక్షించడం విమర్శలకు తావిస్తోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, దేశంలోని 12 రాష్ట్రాలకు సొంత వెబ్‌సైట్లు ఉండగా, ఏపీకి సంబంధించిన ఈ కార్యాలయానికి ప్రత్యేక వెబ్‌సైట్ కూడా లేకపోవడం ప్రజలకు సమాచారం పొందడంలో అడ్డంకిగా మారింది.

**ఆధార్ సమస్యలకు హైదరాబాద్‌లోనే పరిష్కారం**

ప్రస్తుతం ఆధార్ ప్రతి ఒక్క పౌరుడికి అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రం. అయితే, ఆధార్ వ్యవహారాలను పర్యవేక్షించే ఆధార్ ప్రాంతీయ కార్యాలయం కూడా ఏపీలో లేదు. దేశవ్యాప్తంగా ఆధార్‌కి ఎనిమిది ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నప్పటికీ, ఏపీకి సంబంధించిన ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ నుంచే పనిచేస్తోంది. ఆధార్‌లో ఏమైనా సమస్యలు తలెత్తితే, ప్రజలు తమ గోడును చెప్పుకోవడానికి హైదరాబాద్‌లోని అధికారులనే సంప్రదించాలి. ఫోన్ చేస్తే అందుబాటులో లేరనే సమాధానం రావడం, ప్రత్యక్షంగా వెళ్లడం కష్టతరంగా మారడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

# కోనసీమలో మద్యం చిచ్చు

తమ షాపులను మూసివేసి, తాళాలను ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు పడేసి ఆందోళన చేపట్టారు. "బాబోయ్... ఈ లంచాల దోపిడీని తట్టుకోలేకపోతున్నాం. నెలకు లక్ష రూపాయలు తెచ్చి ఇవ్వాలంటే ఎక్కడి నుంచి తేవాలి?" అంటూ వారు బహిరంగంగా నినాదాలు చేశారు. ఈ నిరసనతో అమలాపురంలో తాత్కాలికంగా మద్యం అమ్మకాలు నిలిచిపోయాయి, ఇది స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది.

**ఎక్సైజ్ అధికారులపై మద్యం వ్యాపారుల ఆరోపణలు**

-ఆందోళనకు దిగిన మద్యం దుకాణదారులు ఎక్సైజ్ అధికారులపై తీవ్రమైన ఆరోపణలు చేశారు.

-ప్రతి షాపు నుండి నెలవారీగా రూ. లక్ష మామూళ్లుగా ఇవ్వాలని అధికారులు డిమాండ్ చేస్తున్నారు.

-డబ్బులు ఇవ్వకపోతే తరచుగా బెదిరింపులకు పాల్పడుతూ, తప్పుడు కేసులు పెడుతున్నారు.

-కొనుగోలుదారులను సైతం అరెస్టు చేసి, షాపులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

-అధికారులు కోరినట్లుగా సిండికేట్‌గా ఏర్పడి డబ్బులు ఇస్తే, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మినా పట్టించుకోమని చెప్పినట్లు దుకాణదారులు వాపోయారు. ఈ వేధింపులతో వ్యాపారం చేయడం కష్టంగా మారిందని, తాము లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టినా లాభం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**బెల్ట్‌షాపులపై దాడులే అసలు కారణమంటున్న అధికారులు**

మరోవైపు, అబ్కారీ శాఖ అధికారులు ఈ ఆరోపణలను ఖండిస్తున్నారు. వారి వాదనలు ఇలా ఉన్నాయి:

-మద్యం దుకాణాల పరిధిలో అనధికార బెల్ట్‌షాపులను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు.

-ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.

-ఈ అక్రమాలను అరికట్టేందుకు తాము దాడులు చేస్తున్నాం, పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నాం.

**నిరాధార ఆరోపణలంటూ ఎక్సైజ్ శాఖ కొట్టివేత**

ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ, తమ దాడుల నేపథ్యంలోనే మద్యం దుకాణదారులు కక్ష కట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలను ఆయన పూర్తిగా కొట్టిపారేశారు. అక్రమాలను అరికట్టేందుకే తాము ప్రయత్నిస్తున్నామని, దీనిని అడ్డుకునేందుకే దుకాణదారులు ఈ తరహా ఆందోళనకు దిగారని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదంపై జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ఓట్ల చోరీపై ఆధారాలు...ఆరోపణలు

డూప్లికేట్ ఓటర్లు, తప్పుడు చిరునామాలతో ఉన్న ఓట్లు ఉన్నాయని చెప్పారు.40 వేల తప్పుడు చిరునామాలు: సుమారు 40 వేల మంది ఓటర్లు తప్పుడు చిరునామాలతో జాబితాలో చేర్చారని పేర్కొన్నారు.

**ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు**

రాహుల్ గాంధీ ఈ అక్రమాలకు ఎన్నికల సంఘాన్ని నేరుగా బాధ్యులను చేశారు. బిజెపి ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా 'కీలుబొమ్మగా' మార్చుకుందని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం బిజెపి ఈ కుట్ర పన్నిందని, ఇందుకు ఎన్నికల సంఘం సహకరించిందని ఆరోపించారు.ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా వివరాలను ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లో ఇవ్వకపోవడంపై రాహుల్ గాంధీ అనుమానాలు వ్యక్తం చేశారు. డిజిటల్ రూపంలో డేటా ఇస్తే, సెకన్లలో అక్రమాలను గుర్తించవచ్చని, కానీ తమకు ఈ అక్రమాలను తెలుసుకోవడానికి ఆరు నెలలు పట్టిందని ఆయన చెప్పారు. ఇది కావాలనే చేస్తున్నారని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లోపించిందని తెలిపారు.

**2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రభావం**

2024 లోక్‌సభ ఎన్నికల్లో బెంగుళూరు సెంట్రల్ స్థానంలో తమ అభ్యర్థి మన్సూర్ అలీ ఖాన్ మెజారిటీలో ఉన్నప్పటికీ, తుది ఫలితాల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలవడాన్ని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ ఓట్ల చోరీ, రిగ్గింగ్ కారణంగానే ఫలితాలు మారిపోయాయని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర, హర్యానా వంటి రాష్ట్రాల్లో కూడా ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు విరుద్ధంగా ఫలితాలు రావడానికి ఇలాంటి అక్రమాలే కారణమని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఈ విషయాల గురించి త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ అంశాలు దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కలకలం సృష్టిస్తున్నాయి.

## రైతుల సంక్షేమమే ముఖ్యం

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల బాదుడును పెంచుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరోక్షంగా గట్టి జవాబునిచ్చారు. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలను కాపాడటం తమకు అత్యంత ప్రాధాన్యమని, ఈ విషయంలో ఎన్నటికీ రాజీపడబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటన అమెరికాకు ఒక బలమైన సందేశాన్ని పంపింది.

ట్రంప్ సుంకాల బాదుడు: రెట్టింపైన పన్నులు

అమెరికా రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్‌పై సుంకాలు పెంచింది.

**పాత సుంకాలు:** ఇప్పటివరకు ఉన్న 25% సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి.

**కొత్త సుంకాలు:** అదనంగా 25% సుంకాలను ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురానున్నారు.

**ప్రభావం:** ఈ సుంకాల వల్ల భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం (ముఖ్యంగా రొయ్యలు), తోలు ఉత్పత్తులు, జంతు సంబంధ ఉత్పత్తులపై భారీగా ప్రభావం పడనుంది.

**మోదీ పరోక్ష స్పందన:**

దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదు" అని తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా ఎంత మూల్యం చెల్లించడానికైనా సిద్ధమని, దేశం కూడా అందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇది అమెరికా డిమాండ్లకు కేంద్రం లొంగబోదని సంకేతాలు పంపింది.అమెరికా చాలా కాలంగా భారత్ నుంచి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. కానీ, అలా చేస్తే దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయని కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌ను తిరస్కరిస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిగాయి. అయితే, ఎటువంటి ఏకాభిప్రాయం కుదరలేదు. ఇప్పుడు ట్రంప్ సుంకాలు పెంచడం, భవిష్యత్తులో మరిన్ని సుంకాలు విధించనున్నట్లు ప్రకటించడం రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతోంది.

## బీసీ రిజర్వేషన్లపై పోరాటం

న్యూఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ అంశంపై పోరాటం కోసం ఆయన గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, తమ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం తాము సాయంత్రం వరకు ఎదురుచూస్తామని, ఒకవేళ అది లభించకపోతే ప్రధాని మోదీ ఒత్తిడి వల్లనే అని భావించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

**రిజర్వేషన్ల అమలుకు ప్రత్యామ్నాయ మార్గాలు**

ప్రభుత్వం ఈ బిల్లును అమలు చేయడానికి మూడు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నట్లు రేవంత్ రెడ్డి వివరించారు.

**జీవో జారీ:** ప్రస్తుత చట్టాన్ని పక్కన పెట్టి జీవో జారీ చేయవచ్చు. అయితే, ఇది న్యాయస్థానంలో సవాల్‌కు గురై స్టే వచ్చే అవకాశం ఉంది.

**స్థానిక ఎన్నికల వాయిదా:** ఎన్నికలను తాత్కాలికంగా ఆపడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చు. కానీ, దీనివల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయి గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుంది.

**పార్టీ పరంగా అమలు:** పార్టీలన్నీ బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించేలా ఒత్తిడి తీసుకురావడం. ఈ విధానాన్ని కాంగ్రెస్ అమలు చేస్తుందని, ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తామని చెప్పారు.

**బీజేపీ, బీఆర్‌ఎస్‌లపై విమర్శలు**

రేవంత్ రెడ్డి ఈ విషయంలో బీజేపీ, బీఆర్‌ఎస్‌లపై తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, రాజకీయ రిజర్వేషన్లలో ఉపవర్గీకరణ ఉండదని ఆయన స్పష్టం చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మతాల ప్రాతిపదికన కాకుండా, ఓబీసీలుగానే ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నామని, ఇది గుజరాత్, మహారాష్ట్రల్లోనూ అమలవుతోందని ఆయన గుర్తుచేశారు. ఈ విషయంలో బీజేపీకి బీఆర్‌ఎస్ అండగా నిలుస్తోందని, ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**ఢిల్లీలో పోరాటం కొనసాగుతుంది**

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో మహాధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు తెలిపారని చెప్పారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం మా విధానం, బీజేపీ విధానం ఏమిటో చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం తలచుకుంటే రెండు రోజుల్లోనే ఈ చట్టాన్ని ఆమోదించవచ్చని, కానీ కావాలనే అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమస్యపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన వివరించారు.

# అతలాకుతలం

**హైదరాబాద్ ఆగస్టు 07:** గురువారం గ్రేటర్ హైదరాబాద్‌ను భారీ వర్షం ముంచెత్తింది. కుండపోతగా కురిసిన ఈ వర్షానికి నగరంలోని అనేక రోడ్లు జలమయమయ్యాయి. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, పలు చోట్ల ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది.

**భారీ వర్షపాతం నమోదు** అధికారిక లెక్కల ప్రకారం, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది:

శేరిలింగంపల్లి: 12.6 సెం.మీ, గచ్చిబౌలి: 12.5 సెం.మీ, ఖాజాగూడ: 12 సెం.మీ, శ్రీనగర్ కాలనీ, సరూర్‌నగర్: 11.3 సెం.మీ, ఖైరతాబాద్: 11.1 సెం.మీ, ఎస్సార్ నగర్: 11 సెం.మీ జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, షేక్‌పేట్, మణికొండ, హైటెక్ సిటీ, అమీర్‌పేట్, బోరబండ, సికింద్రాబాద్ వంటి అనేక ప్రాంతాల్లోనూ గాలిదుమారంతో కూడిన భారీ వర్షం కురిసింది.

**ట్రాఫిక్ కష్టాలు, విద్యుత్ అంతరాయం**

వర్షం కారణంగా ఐటీ కారిడార్‌తో సహా పలు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోయింది. చాదర్‌ఘాట్ నుంచి ఎల్బీనగర్ వరకు, ఖైరతాబాద్ నుంచి పంజాగుట్ట, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో వాహనాలు బారులు తీరాయి. పలు చోట్ల వాహనాలు కిలోమీటరు దూరం వెళ్లడానికి గంట సమయం పట్టింది. బంజారాహిల్స్ రోడ్ నెం. 12 వద్ద విద్యుత్ స్తంభం కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట్, బోరబండలలోని కొన్ని భవనాల సెల్లార్లలోకి వర్షపు నీరు చేరి పార్కింగ్ చేసిన వాహనాలు నీట మునిగాయి.

**సహాయక చర్యలు, అధికారిక హెచ్చరికలు**

వర్షం వల్ల తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికి జీహెచ్ఎంసి, హైడ్రా, పోలీసులు, జలమండలి బృందాలు రంగంలోకి దిగాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించి, నగరంలో గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, అత్యవసరమైతే తప్ప నగరవాసులు బయటకు రావద్దని సూచించారు. రెండు రోజుల పాటు నగరానికి వర్షసూచన ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు.

# స్టాడింగ్ కమిటీ ఎన్నికలో క్రాస్ ఓటింగ్ ప్రధాన కారణం మేయర్ పీలా ఏ

### కార్పొరేటర్లలు, మేయర్ మధ్య సమన్వయ లోపం వాస్తవమే.
### ఊసరవెల్లి రంగులు మారి నట్లు, మేయర్ పీలా తన అసలు రంగు బయట పెడుతున్నారు
### స్టాడింగ్ కమిటీ ఎన్నికలకు కూటమి పనితీరుకు ఎటువంటి సంబంధం లేదు.



**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 07:**
తాజాగా జరిగిన జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి 9 సీట్లు గెలిచి మరోసారి ప్రజల విశ్వాసం చురగొన్నామని 39 వార్డు కార్పొరేటర్ మాజీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ మహ్మద్ సాదిక్ అన్నారు. ఆశీలమేట్ట లో గల హొటల్ మేఘాలయ లో జరిగిన ప్రెస్ మీట్ లో సాదిక్ మాట్లాడుతూ నిన్న జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నిలో కూటమి బలపర్చిన సీట్లలో 9 గెలిచికుందని ఒక్క సిటు గెలుచుకున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు మాట్లాడే మాటల్ని చూస్తే ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని జరిగిన పరిస్థితిని తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది కార్పొరేటర్లు క్రాస్ ఓటింగ్‌లో పాల్గొనడం పై వైఎస్ఆర్‌సీపీ నేతలు ఆరోపిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత ఎక్కడ కనబడలేదు గాని కేవలం ఇటీవల మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాస్ ప్రవర్తన నచ్చక కొంతమంది కార్పొరేటర్ లు తమ అసంతృప్తిని, స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వ్యక్తం చేసే చర్యగా చూడాలన్నారు. ఇది పూర్తిగా మేయర్ కు వ్యతిరేకమైన ఓటు గా మాత్రమే చూడాలి గాని వైసిపి నేతలు మాట్లాడ్తున్నట్లు కూటమి ప్రభుత్వ పనితీరు లేదా విధానాలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.మేయర్ ఎన్నికకు ముందు, ఆయన కార్పొరేటర్లతో సమన్వయంగా పనిచేస్తూ, అందరికీ అభివృద్ధి కార్యక్రమాల్లో సంపూర్ణ మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. అయితే, మేయర్ గా ఎన్నికైన తర్వాత, ఆయన వైఖరిలో మార్పు కనిపించింది, అదే విధంగా కార్పొరేటర్లతో సరిగా సమన్వయం చేయలేక పోతున్నారు. మేయర్ అహంకారం ధోరణిలో ప్రవర్తన కలిగి ఉండటం కార్పొరేటర్ లు తమ సమస్యలు చెబితే పట్టించు కోకుండా తమ సొంత నిర్ణయం ప్రకారం మేయర్ పనితీరు ఉండటంతో, అసంతృప్తి చెందిన 22 మంది కార్పొరేటర్లు క్రాస్ ఓటింగ్ ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారన్నా అభిప్రాయం వ్యక్తమవుతోంది అన్నారు. ఇది గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లోని అంతర్గత విషయం మాత్రమే, కూటమి ప్రభుత్వం పై ఎటువంటి అసంతృప్తి ప్రజల్లో లేదని, ఎవరై తో క్రాస్ ఓటింగ్ కి పాలబడ్డారో ఆ కార్పొరేటర్ లతో మాట్లాడి తమకు ఉన్న సమస్యను సామరస్యంగా పరిష్కరించడానికి చర్చించి, పార్టీ పెద్దల దృష్టిలో పెడతాం అన్నారు. ఇప్పటికే వైసిపిని ప్రజలు ఛీ కొట్టిన వారిలో మార్పు రాలేదన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం బలంగా, ఐక్యంగా ఉందని గ్రేటర్ విశాఖపట్నం అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తూనే ఉంటుంది అని మహ్మద్ సాదిక్ పేర్కొన్నారు.

---

# పరమ పవిత్రం రక్షా బంధన్, సోదర భావానికి స్ఫూర్తిదాయకం

### సేవలు, సహనం స్ఫూర్తితో ముందుకు సాగుదాం.
### బ్రహ్మాకుమారీస్ సేవలు ప్రశంసనీయం.
### -నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ.





**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 07:**
సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రతబాగ్చీ పిలుపునిచ్చారు. గురువారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు ఏర్పాటు చేసిన రక్షా బంధన్ వేడుకల్లో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రక్షా బంధన్ అంటేనే అత్యంత ముఖ్యమైన పర్వదినమని, ప్రతి ఇంట శుభం జరిగేందుకు ఎక్కువ మంది ఈ వేడుకలను నిర్వహించు కుంటారన్నారు. పురాణాలు, ఇతిహాసాలలో కూడా రక్షా బంధన్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ద్రౌపదీ శ్రీకృష్ణ భగవానుడికి రక్ష కట్టి తనను ఎప్పుడూ రక్షిస్తూ ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. అందువల్లే ద్రౌపదికి శ్రీకృష్ణుడు అన్ని వేళలా అండగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో ముందుకు సాగినప్పుడు సమాజంలో ఘర్షణలకు, వివాదాలకు అవకాశం ఉండదన్నారు. తనను గుర్తుంచుకుని బ్రహ్మకుమారీస్ రక్ష కట్టడం సంతోషం కలిగిస్తుందన్నారు. విశిష్ట అతిధిగా హాజరైన ప్రముఖ సంఘ సేవకులు కమల్ బెయిడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిధి మేరకు సహాయ కార్యక్రమాలు అందించాలన్నారు. తనకు రక్షా బంధన్ వేడుకలంటే ఎంతో సెంటి మెంట్ తో కూడుకున్నదన్నారు, సోదర భావానికి రక్షా బంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. బ్రహ్మ కుమారీస్ ప్రతినిధులు బికె రామేశ్వరి, శివలీల మాట్లాడుతూ ప్రతీ ఏటా రక్షా బంధన్ వేడుకలు జర్నలిస్టుల నుంచే ప్రారంభించడం అనవాయితీగా వస్తుందన్నారు. శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకునే ఈ పర్వదినం మానవ జాతికే కాకుండా సకాల జీవరాశులకు ప్రకృతిని కూడా కఠినాతి కఠినమైన ఆపదల నుంచి రక్షించి తిరిగి మానవ సృష్టిని సువర్ణభారతంగా తయారు చేసేందుకు ఇటువంటి పండుగలు దోహదం చేస్తాయన్నారు. ఏజ్ కేర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎన్,ఎస్ రాజు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, సీనియర్ పాత్రికేయులు ఆర్.నాగరాజు పట్నాయక్ తదితరలంతా మాట్లాడుతూ సమాజంలో బ్రహ్మకుమారీస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రతి పండగను జర్నలిస్టులతో జరుపుకోవడం అత్యంత అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అతిధులతో పాటు, పెద్ద ఎత్తున జర్నలిస్టులకు రాఖీలు కట్టి లడ్డూ మిఠాయిలు. జ్ఞాపికలను అందజేశారు.

---

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో వంశీకృష్ణ

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 07:**
దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ 29 వ వార్డు పరిధిలో 1 కోటి 11 లక్షల జీవీఎంసీ నిధులతో ఆంథోనీ నగర్ వద్ద, 30 వార్డ్ పరిదిలలో 50.10లక్షలు జీవీఎంసీ నిధులతో కేజీహెచ్ డౌన్ వార్డ్ బాయ్ లైన్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సౌత్ ఇంచార్జ్ సుధాకర్, జనసేన ఇన్చార్జి శివప్రసాద్ రెడ్డి, 29 వార్డ్ కార్పొరేటర్ నారాయణ రావు, 30 వార్డ్ కార్పొరేటర్, అప్పల రత్నం, కూటమి శ్రేణులు. 29వార్డ్ పరిధిలో ఏరియాలో 60.30లక్షల నిధులతో పెంటవీధి లోని సెయింట్ ఆంటోనీ హై స్కూల్ తూర్పు వైపున రోడ్డు విస్తరణలో భాగంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం. 29 వార్డ్ పరిధిలో 19.95 లక్షల నిధులతో రామజోగిపేటలో శిథిలావస్థకు చేరుకున్న సిసి రోడ్డు, సిసి డ్రెయిన్ల పనులు. 29 వార్డ్ పరిధిలో 19 లక్షల తో ప్రకాశరావుపేటలో స్పోర్ట్స్ క్లబ్ అభివృద్ధి పనులు. 29 వార్డ్ పరిధిలో బంగారమ్మ ఆలయం నుండి ఊటగెడ్డ వరకు సిసి రోడ్లను అభివృద్ధి కి 12లక్షల నిధులు. 29 వార్డ్ పరిధిలో పెంటవీధి లోని వాంబేకాలనీలో ఉన్న స్కీమ్ భవనం మరమ్మతులు కొరకు 16.30లక్షల నిధులు. 30 వార్డ్ పరిధిలో తాడివీధి వద్ద అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కొరకు 19.60 లక్షల నిధులు. 30 వార్డ్ పరిధిలో 20 లక్షల నిధులతో పోలీస్ క్వార్టర్స్ దగ్గర తాడివీధి వద్ద కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణము. 30 వార్డ్ పరిధిలో 10.50 లక్షల నిధులతో మంతా వారి వీధి నందు సిసి రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని మేజర్ రోడ్లు పనులు పూర్తి చేసామన్నారు. చిన్న చిన్న మరమ్మతులు ఉన్న అన్ని రోడ్లు త్వరలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ బాగు చేస్తామని, నియోజకవర్గ పరిధిలో ఆర్చిలు ,ఆలయాలు, కమిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు.జనతాబజారు, పూర్ణ మార్కెట్ అభివృద్ధి చేస్తాము, త్వరలో నూతన రైతు బజారు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాము. గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలు గమనించాలి అని, గత ప్రభుత్వం ప్రజలను, అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమము, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తోందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మళ్ళీ ఓట్లు అడుగుతాం అన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఈ ఈ, డి ఈ వెంకటేశ్వర రావు, ఏఈ లు, టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, వార్డ్ కూటమి ఇంచార్జి లు పాల్గొన్నారు.



---

# అనకాపల్లి షాపుల్లో సంతరించుకున్న పండగ శోభ



**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్ట్ 07:**
శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం సందర్భంగా పట్టణంలో గురువారం పండగ శోభ సంతరించుకుంది. వరలక్ష్మి దేవి వ్రతం మహిళలు ఎంతో భక్తి ప్రపత్తులతో చేసే వ్రతం కావడంతో అమ్మవారికి అత్యంత వైభవంగా పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా బంగారు వరలక్ష్మి కాసు, కొత్త చీరలు, పండ్లు పువ్వులు ఎవరు శక్తికి తగ్గట్టుగా వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది. వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా పట్టణం లోని మెయిన్ రోడ్డు, బండి గాడి వీధి, పెరుగు బజార్ జంక్షన్ లు జనంతో కిటకిటలాడాయి. రోడ్లన్నీ రద్దీగా మారాయి. వస్త్ర దుకాణాలు బంగారు వెండి దుకాణాలు మహిళలతో కిక్కిరిసిపోయాయి. పూలు పళ్ళు రెట్టింపు ధరలతో ఆకాశాన్నిఅంటాయి. సాధారణ రోజుల్లో 300 రూపాయలు అమ్మే చామంతి పూలు 700 రూపాయలు అమ్మకాలు జరిగాయి. అలాగే పండ్లు రేట్లు కూడా రెట్టింపు ధరలకు అమ్మకాలు జరిగాయి. మహిళలు వెండి బంగారు వస్తువులు వస్త్రాలు ఉత్సాహంగా కొనుగోలు చేశారు. అలాగే జనరల్ స్టోర్స్ లు కుంకుమ పసుపు అగరవత్తులు వంటి పూజా సామాగ్రి ఆమె దుకాణాలు సైతం జనంతో నిండిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలో జనం రావడంతో కాసింత ట్రాఫిక్ సమస్య తలెత్తింది.పట్టణమంతా పండగ శోభ ఒకరోజు ముందే సంతరించుకుంది.

# సీజనల్ వ్యాధులపై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**బాపట్ల, పెన్ సత్తా, ఆగష్టు 7:-**



సీజనల్ వ్యాధులపై జిల్లా అధికారులతో బాపట్ల జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి గురువారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణ బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు.డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో లార్వ నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి రోజు డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే నిర్వహించలన్నారు.డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేసి దోమల ఉత్పత్తిని అడ్డుకోవాలని తెలిపారు.అన్ని నీళ్ల ట్యాంకులను శుభ్ర పరచి క్లోరినేషన్ చేయాలన్నారు.తాగునీటీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు.లికేజిలు ఉన్న మంచి నీళ్ల పైపు లైన్లను గుర్తించి కొత్త పైపు లైన్లను ఏర్పాటు చేయాలన్నారు.చెత్త డంపింగ్ యార్డులలో మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో ఫాగింగ్ తప్పనిసరిగా నిర్వహించలన్నారు.దోమల లార్వా నిర్ములనకు నీళ్ల ట్యాంకర్లలో గంబుషియా చేపలతో లార్వా నిర్ములన చేపట్టాలన్నారు.జిల్లాలోని బాపట్ల,నిజాంపట్నం, చెరుకుపల్లి, వేటపాలెం మండలాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఫీవర్ సర్వే తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఆపకూడదని తెలిపారు.విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు.ఇప్పటికే గ్రామ స్థాయిలో సస్పెన్షన్లు జరిగాయాని తెలిపారు.

# ఎస్ టి యు సభ్యత్వ నమోదు

**మైదుకూరు**
ఎస్ టి యు మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మైదుకూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు అయిన నంద్యాలం పేట, శెట్టి వారి పల్లి, వనిపెంట,లెక్కల వారి పల్లి,మైదుకూరు ఉర్దూ హైస్కూల్ ,గర్ల్స్ హై స్కూల్,ఎస్.మైదుకూరు ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య, ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎస్ టి యు కృషి చేస్తుందని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న డి ఏ లు ఐ ఆర్ ప్రకటించాలన్నారు.

## చేనేత డిజైన్ డెవలప్మెంట్ కి జాతీయ అవార్డు అందుకున్న జూజారె నాగరాజు



ధర్మవరం, పెన్ సత్తా, ఆగస్టు 07:
న్యూ దిల్లీ లోని భారత్ మండపం నందు జరిగిన 11 వ చేనేత దినోత్సవం కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి దేశ నలమూలాల నుంచి కొన్ని వందల మంది చేనేత కార్మికులను అతిథులుగా పిలిపించారు. ఆంధ్రప్రదేశ్ లోని, సత్య సాయి జిల్లా, ధర్మవరంలో నివసిస్తు, చేనేత వృత్తి చేస్తూ, కొత్త కొత్త డిజైన్ నందు రాణిస్తూ, ఎన్నో అద్భుతాలను చేస్తూ, గతంలో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డు లను అందుకున్న జూజారె నాగరాజును కేంద్ర ప్రభుత్వం ఇతని పనితనాన్ని గుర్తించి, జాతీయ స్థాయిలో చేనేత డిజైన్ డెవలప్మెంట్ అవార్డును అందించారు. కేంద్ర చేనేత %డ% జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, హిమాచల్ పార్లమెంట్ సభ్యులు కంగనా రనౌత్ (ప్రముఖ సినిమా యాక్టర్), హ్యాండ్లూమ్స్ కమీషనర్ ఎం. బీనా, ఇతర శాఖల మంత్రులు, అధికారుల ఆధ్వర్యంలో కంగనా చేతుల మీదుగా జూజారె నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన చేనేత కార్మికులు వారి సంతోషాని, మద్దతును జూజారె నాగరాజు కు తెలుపుతూ అభినందిస్తూ, ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రయాణికుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయండి : యార్లగడ్డ

గన్నవరం, పెన్ సత్తా, ఆగస్టు 07:



ఈ నెల 15 వ తేదీ నుండి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నందున, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ వసతి ముందస్తు ఏర్పాట్ల పై గన్నవరం డిపో మేనేజర్, సూపర్వైజర్లతో గురువారం సాయంత్రం విజయవాడ లోని క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్లు, బస్ స్టాప్ ల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బస్టాండ్, బస్ స్టాప్ ల్లో ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా తగినన్ని బెంచ్ లు ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించడంతో పాటు, తగిన విధంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివిధ రూట్లో తిరుగుతున్న బస్సులను ఫిట్నెస్ పరీక్షలు చేయించి, దారిలో బస్సులు ఆగిపోకుండా చూడాలన్నారు. టాయిలెట్లను ఆధునికరించాలని, బస్టాండ్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించేలా సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని, ప్రయాణికులు చేయి ఎత్తిన చోట బస్సులను ఆపి ప్రయాణికులను బస్సులు ఎక్కించుకోవాలని యార్లగడ్డ సూచించారు. గన్నవరం డిపోలో మొత్తం 61 బస్సులు ఉండగా 54 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నామని, ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ శివాజీ ఎమ్మెల్యే వెంకట్రావ్ కి వివరించారు.

## గ్యాస్ సిలిండర్ ప్రమాదం పై స్పందించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, పెన్ సత్తా, అగస్ట్ 07:
ఫిషింగ్ హార్బర్ లో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన పై



తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎంపీ శ్రీభరత్.ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

### బంగారు కుటుంబాల దత్తత పై

# నీడ్ అసెస్మెంట్ సర్వే పూర్తి చేయాలి

**బంగారు కుంటుబాల దత్తత**
**స్వచ్ఛందమే ఎవరినీ బలవంతం చేయొద్దు.**
**ఎరువుల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలి**
**ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.**



అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 07:
ఎరువుల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్నారు. పి 4, ఎరువులు, డాక్యుమెంటేషన్ అప్ లోడ్, జిల్లాల్లో మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాల పై గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల అవసరాలను ముందుగా గుర్తించాలని, పటిష్ట పర్యవేక్షణ జరగాలన్నారు. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ ఆక్టివ్, ఇన్ ఆక్టివ్ ఖాతాల వివరాలు పరిశీలించాలన్నారు. పి 4 లో మార్గదర్శి, బంగారు కుటుంబాల అనుసంధానం, అవసరాల సర్వే తదితర అంశాలను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఈ విషయంలో ఎవరినీ బలవంతం చేయవద్దని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. పి-4 పై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా హేండ్ బుక్ ను కూడా రూపొందించి, అందరు జిల్లా కలక్టర్లకు షేర్ చేయడం జరిగిందని, దాని లోని అన్ని అంశాల పై పూర్తి అవగాహన ఏర్పర్చుకుని ఆ ప్రకారం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జిల్లాల్లో పబ్లిక్, ప్రవేట్ పార్టనర్ షిప్పు ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో భూమిని గుర్తించాలని, కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. ఈ ప్రాజెక్టులు ఏర్పాటుకు సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని కావున దీని పై కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ పి-4 హేండ్ బుక్ లోని సూచనలను పాటిస్తూ అందిరికీ అవగాహన కల్పిస్తమన్నారు. బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసస్మెంట్ సర్వే ప్రక్రియను త్వరతిగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి సిపిఓ జి. రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, డిఆర్డిఎ పిడి శచి దేవి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహారావు తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

**చేనేత సోదరులకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం**
**ధర్మవరం చేనేతకు మెగా హ్యాండ్లూమ్**
**క్లస్టర్ కి త్వరలో భూమి పూజ మంత్రి.**
**భారత సంస్కృతి ప్రతీకగా చేనేత**
**రంగం కలెక్టర్ టి.ఎస్. చేతన్..**
**చిప్ జాకార్డ్ లాంటి ఆధునిక పద్ధతుల**
**ప్రోత్సాహమే మార్గం పరిటాల శ్రీరామ్.**



ధర్మవరం, పెన్ సత్తా, ఆగస్టు 07:
వారసత్వ సంపదగా నిలిచిన చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఆరోగ్య సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం కదిరి గేటు వద్ద ఉన్న నేతన్న విగ్రహం సమీపంలో 11 వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతికి, మన ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. ఇటువంటి గొప్ప రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చేనేత రంగాన్ని కేంద్ర స్థాయిలో గుర్తించి, 2015, ఆగష్టు 7 వ తేదీన చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఈ రోజు 11 వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించు కుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు వంటి పథకాలు ప్రజలకు నేరుగా లాభం చేకూర్చుతున్నాయని వివరించారు. చేనేత మగ్గాల కోసం 200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందించేందుకు నిన్న (బుధవారం) కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హులైన చేనేత కుటుంబానికి నేరుగా రూ.25,000లు చెల్లిస్తుందని చెప్పారు. అలాగే జీఎస్టీ భారం నుంచి చేనేతలను విముక్తం చేయాలని నిర్ణయించి, 5% జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. రా మెటీరియల్ సప్లై స్కీమ్ కింద గత ఆర్థిక సంవత్సరంలో రూ.164 కోట్లు చెల్లించగా, అందులో రూ.25 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించినట్టు వెల్లడించారు. అలాగే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ధర్మవరంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ క్రమంలో మార్కెట్ యార్డులో 10 ఎకరాల స్థలాన్ని గుర్తించి, త్వరలో భూమిపూజ నిర్వహించనున్నట్టు తెలిపారు.
వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద ధర్మవరం చేనేతకు లభించిన కేంద్ర ప్రభుత్వం అవార్డు మన జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధర్మవరం చేనేతను మరింత స్థాయిలో నిలబెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండబోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ చేనేత కేవలం జీవనోపాధి కాదు, భారత సంస్కృతిని ప్రతిభింభించే ప్రతీక లాంటి వృత్తి అని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం అత్యధిక జనాభాకు ఉపాధి కల్పిస్తున్నది అని, దేశం లోని మొత్తం వస్త్ర ఉత్పత్తిలో 19% భాగస్వామ్యం కలిగియున్నదన్నారు.ప్రపంచం అన్ని రంగాల్లో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. 11 వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత డిజైనింగ్ నందు జాతీయ అవార్డ్ అందుకున్న జిల్లా చేనేత డిజైనర్ జే.నాగరాజు ను మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, పరిటాల శ్రీరామ్ అభినందించారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం పథకం కింద త్వరలో రూ.25 వేలు సాయం అందనుంది. ఇది ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం, మగ్గం ఉన్న ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం తీసుకుందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నెల రోజుల లోపు ఖచ్చితంగా బిల్లులు పంపేలా చూడాలి, ఆలస్యం అయితే బిల్లుల్లో తప్పులు వచ్చి చేనేతలకు నష్టం వాటిల్లుతుంది. అని పేర్కొన్నారు. ప్రస్తుతం 10 వేల మంది అర్హులుగా గుర్తించారు. అయినా సరే ఎవరైనా అర్హులైందీగా వదిలిపెట్టబడ్డారేమో అన్నది కూడా సమీక్షించాలని కోరుతున్నా అన్నారు. చేనేత కుటుంబాల సమస్యలు వినేందుకు మా బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే కృషిలో ఉంది అన్నారు. జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులకు కష్టం నేర్పించాల్సిన పని లేదు, కానీ వారి కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలి అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం చేనేత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తోంది. పాత కాలపు 24 వేల ఇన్స్టాల్ మెంట్ విధానం అవసరం లేదు. ఈ సారి నేరుగా రూ.25 వేలు అందించాలన్నదే మా పట్టుదల అని స్పష్టం చేశారు. సాంకేతికత అనేది చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేయగలదని మనం గుర్తించాలి. ఇప్పుడున్న చిప్ జాకార్డ్లు వలన మరమగ్గాలకు ధీటుగా చీరలు తయారీ సాధ్యం అవుతుంది. ఈ యంత్రాలను అందుబాటులోకి తేవడమై మంత్రి సత్యకుమార్ ప్రత్యేకంగా పరిశీలించాలి అని కోరారు. ఇక కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో బీజేపీ మిత్రపక్షాల పాలనలో నేత కార్మికులకు మంచి రోజులు వచ్చాయని ఇద్దరు నేతలు అభిప్రాయపడ్డారు. ఉచిత విద్యుత్, ఐదు శాతం జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధుల మంజూరుతో పాటు చేనేత పునరుజ్జీవానికి కావాల్సిన అన్ని చర్యలూ వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ చేనేత కార్మికులైన కాంతమ్మ, ఆంజనేయులు, ఈశ్వరయ్య, రామకృష్ణ తదితరులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముందుగా ముఖ్య అతిథులు నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన స్టేట్ జనరల్ సెక్రటరీ చిలకం మధుసూదన్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళి కృష్ణ, జాయింట్ డైరెక్టర్ కన్న బాబు, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జయ శ్రీ, ఎన్డీఏ కూటమి నాయకులు పరిశే సుధాకర్, కాటమయ్య, జింక చంద్ర, జింక రామాంజనేయులు, రాఘవ, ఓబులేసు, పోతుకుంట రాజు, చేనేత ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

## ఫిషింగ్ హార్బర్ సమీపంలో స్క్రాప్ దుకాణంలో ఘోర ప్రమాదం

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 07:**
విశాఖపట్నం నగరం లోని ఫిషింగ్ హార్బర్ సమీపంలో గురువారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. స్క్రాప్ దుకాణంలో వెల్డింగ్ పనుల కోసం ఉపయోగిస్తున్న గ్యాస్ సిలిండర్ అకస్మాత్తుగా పేలడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తీవ్రతతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. కొన్నిటిని గుర్తించ లేనంతగా విపరీతంగా దెబ్బతిన్నాయని తెలుస్తోంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది, రెస్క్యూ బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. వెల్డింగ్ పనుల్లో వినియోగించే సిలిండర్ లోపమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. మృతుల కుటుంబాలకు పోలీసు శాఖ ప్రాథమిక సమాచారం అందజేసింది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులు పరిస్థితిని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పరిశీలించారు.



## గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 07:**
ఫిషింగ్ హార్బర్ బుక్కా విధి సమీపంలో గ్యాస్ సిలిండర్ పేలిన ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్. ఘటనకు గల కారణాలను, వివరాలను, స్థానికులు, అధికారులను అడిగి తెలుసు కుంటున్న ఎమ్మెల్యే, కలెక్టర్. ప్రమాద ఘటన చూసి చలించి పోయిన ఎమ్మెల్యే, కలెక్టర్. ఘటనలో కొందరు మృతి చెందడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్. హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసి, క్షతగాత్రుల కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే, కలెక్టర్.




# నాటు తుపాకుల ఏరివేతే లక్ష్యంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్.

**విజయనగరం, పెన్ సత్తా, ఆగస్టు 07:**
నాటు తుపాకుల ఏరివేత, గంజాయి, నాటు సారా నియంత్రణే లక్ష్యంగా ఏజన్సీ ప్రాంతాల్లోని ముందుగా గుర్తించిన గిరిజన గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ అపరేషను నిర్వహించాలని, అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. నాటు తుపాకులు కలిగి ఉండడం, లైసెన్సు లేకుండా తుపాకుల వినియోగించడం చట్టరీత్యా నేరమన్న విషయాన్ని గ్రామస్థులకు అర్ధమయ్యే రీతిలో వివరించి, అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాల్లో అడవి పందుల నుండి పంటలనురక్షించు కొనేందుకు, అడవి పందులను వేటాడేందుకు కొంత మంది నాటు తుపాకులను అనధికారంగావినియోగిస్తున్నట్లుగా పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. క్షేత్ర స్థాయిలో నాటు తుపాకులు వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించాలన్నారు. ఇందుకు గ్రామ స్థాయిలో నిఘా ఏర్పాటు చేయాలని, మహిళా సంరక్షణ పోలీసులు, దత్తత గ్రామాల పోలీసు సిబ్బంది సేవలను వినియోగించు కోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు చేసే సమయంలో నాటు తుపాకులు కలిగి ఉండడం ఇండియన్ ఆర్మ్స్ యాక్టు ప్రకారం తీవ్రమైన నేరం పరిగణించడం జరుగుతుందన్నవిషయాన్ని గిరిజనులు, గ్రామస్థులకు అర్ధమయ్యే రీతిలో తెలపాలన్నారు. ఎవరి వద్దనైనా నాటు తుపాకీ ఉన్నట్లయితే స్వచ్ఛందంగా అప్పగించాలన్నారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ లో ఎవరి వద్దనైనా నాటు తుపాకులు పట్టుబడితేవారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషనుకు నిర్వహించే ముందు ఆపరేషను యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని, ఆపరేషనులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి వారు నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయా గ్రామాల్లోని ప్రజలతో వ్యవహరించాల్సిన తీరును గురించి ముందుగా వివరించి, దిశా నిర్దేశం చేయాలన్నారు. సోదాల్లో ఏమైనా గంజాయి, నాటుసారా, నాటు తుపాకులు లభ్యమైతే వారి పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలుచేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన టెలి కాన్ఫరెన్సులో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, పలువురు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్స్ వద్ద ట్రాఫిక్ సమస్యల పై కేంద్ర మంత్రికి వివరించిన ఎంపీ

**ఏలూరు, పెన్ సత్తా, ఆగస్టు 07:**
ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రైల్వే ట్రాక్స్ వద్ద ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ ఆవశ్యకత పై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ?పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కలిసి పలు పెండింగ్ ప్రాజెక్టులు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్తూ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో మాట్లాడిన ఎంపీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో 12 ముఖ్యమైన ప్రధానమైన రైల్వే లెవెల్ క్రాసింగ్లు ఉన్నాయని, ఇవి అప్ ల్యాండ్ డెల్టాను కలుపుతూ భారీ ట్రాఫిక్ ఉండే ప్రాంతాలు కావడం వల్ల, ఇవి జాతీయ రహదారి సమీపంలో ఉన్నందువైన భారీగా ట్రాఫిక్ జామ్ లకు కారణం అవుతున్నాయని అందువల్ల ఈ ప్రదేశాల్లో ఆర్ఓబి లేదా ఆర్యుబి నిర్మించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి కి ఇచ్చిన వినతిపత్రంలో మరో నాలుగు ప్రధానమైన రైల్వే లెవెల్ క్రాసింగ్ సమస్యలను కూడా ప్రస్తావించారు. పలు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్



కాలేజీలు ఉన్న ఈ ప్రాంతంలో రైల్వే క్రాసింగ్ ల వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆర్వోబిల పనులు వేగవంతంగా నడిచే విధంగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం లోని సంబంధిత రైల్వే అధికారులకు తగిన మార్గదర్శకాలు జారీ చేయవలసిందిగా ఎంపీ కేంద్రమంత్రిని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు. ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ఇచ్చిన వినతి పత్రం పై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రాధాన్యతా క్రమంలో అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు వేగంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## విఎంఆర్డిఎ స్పోర్ట్ మీట్ పురస్కరించు కొని క్రీడాకారుల జెర్సీ ఆవిష్కరణ




**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 07:**
వి.ఎం.ఆర్.డి.ఏ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించు కొని నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న క్రీడా ఉత్సవం (స్పోర్ట్స్ మీట్) కు సంబంధించిన క్రీడాకారులు ధరించే జెర్సీ (టీ షర్ట్) లను వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్, గురువారం ఉదయం సమావేశమందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ ఈ క్రీడా ఉత్సవం ఈ నెల 9 న ప్రారంభించటం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఉత్సవం లో వి.ఎం.ఆర్.డి.ఏ ఉద్యోగులు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడా ఉత్సవంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, బాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహిస్తున్నామని, వీటిలో వి.ఎం.ఆర్.డి.ఏ లో అన్ని విభాగాల నుంచి సుమారు 200 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ఉద్యోగులకు ఆట విడుపుగా ఈ తరహాలో క్రీడా ఉత్సవం నిర్వహించటం వల్ల వారంతా మరింత ఉత్సాహంగా పని చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ వి.ఎం.ఆర్.డి.ఏ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర రావు, రవికుమార్, ప్రసాద్, హేమంత్, ఈశ్వరరావు, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల గోడ పత్రిక విడుదల :ప్రగడ

**మునగపాక, పెన్ సత్తా, అగస్ట్ 07:**
యల్లమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆగస్టు 18, 19,20 తేదీలలో రాష్ట్ర స్థాయి స్రీల, పురుషుల




కబడ్డీ పోటీలు, మునగపాక మండలం లోని నాగులపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర రహదారులు అభివృద్ధి సంస్థ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు వెంకట సతీష్, రాష్ట్ర స్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీల పోస్టర్లను ఇరువురు చేతుల మీదుగా ప్రగడ నాగేశ్వరరావు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాసరావు, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, సరగడం యోగి నాగేశ్వర రావు, పొలమరశెట్టి మురళి, ఎల్లేటి మాధవ్, బొడ్డేడ అప్పల నాయుడు, ఆడారి గణేష్, మల్ల రాజేష్, కాంద్రేగుల నూక అప్పారావు, మొల్లి వెంకీ నాయుడు, ఇల్లా రాజు, కర్రీ రాజు, కొయ్య రమణ, ఆడారి భాస్కరరావు, పల్లా సన్యాసిరావు, కోయిలాడ పరశురాం, పలమరశెట్టి నాగు, దాడి అప్పల నాయుడు, వల్లి ఉమామహేశ్వర రావు, తదితరులు పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా విస్తరిస్తోంది ఎంపీ

విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 07:
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా విస్తరిస్తోంది. రాబోయే రోజుల్లో నగరాల తీరుతెన్నులను మార్చే శక్తిగా మారనుంది అని విశాఖపట్నం పార్లిమెంట్ సభ్యులు మతుకుమల్లి శ్రీ భరత్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల తగ్గింపు, ప్రజల సౌకర్యాలకు అనుగుణంగా అనేక కొత్త మార్గాలు ఏఐ ద్వారా అందుబాటు లోకి రానున్నాయి అని ఎంపీ శ్రీభరత్ అన్నారు. విశాఖ వంటి అభివృద్ధి చెందుతున్న నగరానికి ఏఐ మరింత తోడ్పడనుంది అని స్మార్ట్ రోడ్లు, సమర్ధవంతమైన పార్కింగ్ సిస్టమ్లు, ప్రజలకు చక్కటి సేవలు అందించే తత్వంతో కొత్త టెక్నాలజీలు రూపుదిద్దుకుంటున్నాయి అని ఎంపీ శ్రీభరత్ తెలియజేసారు. భవిష్యత్ లో ఏఐ ఆధారిత పరిష్కారాలు విశాఖ ను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు కీలక పాత్ర పోషించనున్నాయి అని, అందుకు అనుగుణంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ వెల్లడించారు.



## మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలి

### వీఎంఆర్డీఏ, జీవీఎంసీ కమిషనర్ల సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.



**విశాఖపట్టణం, పెన్ సత్తా, ఆగస్టు 07:** విశాఖ నగరంలో చేపట్టాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా అందుబాటు లోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని రకాల సాంకేతిక అంశాలను, టెండర్ల ప్రక్రియలను త్వరితగిన పూర్తి చేయాలని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో గురువారం తన ఛాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విశాఖపట్టణం, విజయనగరం, అనకాలపల్లి జిల్లాల వరకు విస్తరించిన వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టాల్సిన 25 మాస్టర్ ప్లాన్ రోడ్ల పై సమీక్షించారు. ఏయే చోట్ల ఎంత భూమి అవసరం, స్థానిక సమస్యలు, ప్రణాళికలు తదితర అంశాల పై చర్చించారు. భూసేకరణ, టెండర్లు, టీడీఆర్ ల జారీ ప్రక్రియలను నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలని సూచించారు. టెండర్ల ప్రక్రియలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ రెండో వారం నుంచి పనులు మొదలు పెట్టాలని నిర్దేశించారు. పనులను ముమ్మరం చేయాలని, 2026 జూన్ లేదా జూలై నాటికి రోడ్లు అందుబాటు లోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఆర్%ఀ%బి, ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులు సమన్వయం వహించి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.

## ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఐటీ అభివృద్ధికి తీసుకున్న చర్యలేంటి

### ఎంపీ పుట్టా అడిగిన ప్రశ్నకు, మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖిత పూర్వక సమాధానం.

దిల్లీ, ఆగస్టు 07: ఎన్డీఏ ప్రభుత్వం గత 5 ఏళ్ళు అధికారం లోకి వచ్చిన తర్వాత చిన్న పట్టణాలు, నగరాల్లో ఐటీ పరిశ్రమ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టిందని, పార్లమెంట్ వర్షాకాల



సమావేశాల సందర్భంగా లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు, కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.?భారత ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్టిపిఐ) ద్వారా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఐటీ రంగం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియచేశారు. 68 ఎస్టిపిఐ కేంద్రాల్లో, 60 కేంద్రాలు టైర్ 2, 3 నగరాల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో 4 కేంద్రాలు (కాకినాడ, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం) ఉన్నాయని తెలిపారు. గత 5 సంవత్సరాల్లో 9 కొత్త ఇన్‌క్యుబేషన్ కేంద్రాలు,15 ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కేంద్రాలు (సిఓఈఎస్) ఏర్పాటు చేసారని, 1,121 స్టార్ట్ అప్స్ కు 445.77 కోట్లు వ్యయం చేయగా, ఇందులో గత మూడేళ్ల లోనే 590 స్టార్ట్ అప్స్ కు రూ. 39.86 కోట్లు నేరుగా అందించడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. ?మెట్రోయేతర ప్రాంతాల్లో ఎస్టిపిఐ యూనిట్ల ద్వారా 2.98 లక్షల ఉద్యోగాలు, స్టార్ట్ అప్స్ ద్వారా 9,800 ఉద్యోగాలు కల్పించబడ్డాయని సమాధానం ఇచ్చారు. 2024%-%25 లో ఎస్టిపిఐ యూనిట్ల ద్వారా 10.64 లక్షల కోట్లు విలువైన సాఫ్ట్ వేర్ ఎగుమతులు చేసినట్లు తెలిపారు.ఎన్పిఎస్పి 2019 (సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల జాతీయ విధానం) ద్వారా భారత ఐటీ రంగాన్ని సేవల ఆధారితంగా కాకుండా ఉత్పత్తుల ఆధారితంగా అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో దేశంలో ఐటీ పరిశ్రమ ఆదాయం 177 బిలియన్ డాలర్ల నుంచి 283 బిలియన్ డాలర్ల కు చేరింది. 50.8 లక్షల ఉద్యోగాలు కల్పించ బడ్డాయి. స్టార్టప్ ల సంఖ్య 32,000 కు చేరగా, 90,000 పేటెంట్లు దాఖలైనట్లు మంత్రి తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్టిపిఐ, ఎన్పిఎస్పి విధానాలు భారతదేశాన్ని డిజిటల్ ఉత్పత్తుల కేంద్రంగా మార్చడంలో కీలకపాత్ర పోషించాయని, ఇవి వికేంద్రీకృత అభివృద్ధి, ఉద్యోగ సృష్టి, స్టార్టప్‌లకు మద్దతు వంటి విభాగాల్లో గణనీయమైన ఫలితాలను ఇచ్చినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# జన సురక్ష పథకాలు వినియోగించుకోండి

### తక్కువ ప్రీమియంతో జీవిత భద్రత,

### విశాఖ జోనల్ హెడ్ శాలినీ మీనన్.




**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 07:** లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయనగరం రీజియన్ ఆధ్వర్యంలో జన సురక్ష క్యాంప్ గురువారం అనకాపల్లి నగరం లోని శంకరం మీటింగ్ హాల్, గుండాల జంక్షన్ నందు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖపట్నం జోనల్ హెడ్ శాలినీ మీనన్ మాట్లాడుతూ, పీఎం జెజెబివై, పీఎం ఎస్బివై, ఏపీవై, రైతు కార్డుల రీకేవైసీ లాంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ద్వారా బ్యాంకు ఖాతాదారులకు ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్బివై) ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై) పథకాల నమోదు నిర్వహించారు. శాలినీ మీనన్ మాట్లాడుతూ, పిఎంఎస్బివై ద్వారా కేవలం రూ.20 వార్షిక ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద భీమా కవరేజీ లభిస్తుందని, అలాగే పిఎంజెజెబివై ద్వారా రూ.436 ప్రీమియుతో 18 నుండి 55 సంవత్సరాల వయసున్నవారికి సహజ మరణం లేదా ప్రమాద మరణానికి రూ.2 లక్షల బీమా లభిస్తుందన్నారు. ఇంత తక్కువ ప్రీమియోతో జీవిత భద్రతను పొందే అవకాశం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సచిదేవి, ఎల్డిఎం సత్యనారాయణ, యూబీఐ ట్రైనింగ్ హెడ్ పి.ఎస్.రాజా, బ్యాంకు మేనేజర్లు, అధికారులు, బిజినెస్ కరస్పాండెంట్‌లు, సిఎఫ్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డ్వాక్రా మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, పథకాల గురించి అవగాహన పొందారు.

# చేనేత పరిశ్రమలను పోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఆగస్టు 07 :** సాంప్రదాయక చేనేత రంగాన్ని ఆదుకొనుటకు ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను వినియోగించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అచ్యుతాపురం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎమ్మెల్యే సుదరపు విజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ చేనేత మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా నిలిచిన ఈ రంగాన్ని కాపాడటం కోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించుటకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని, ప్రోత్సాహకాలు అందిస్తున్నదట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ ను ఈ నెల నుండి 100 యూనిట్ల నుండి, 200 యూనిట్లకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో 2,593 చేనేత నేత కార్మికులు వీవర్స్ పెన్షన్ పథకం కింద లబ్ది పొందుచున్నారని, 16 మంది చేనేత కార్మికులు వీవర్స్ ముద్రా యోజన 2024-25 కింద రూ.13.90 లక్షల ఆర్థిక సహాయంతో రుణాలు అందజేసినట్లు తెలిపారు. నేషనల్ హ్యాండ్ లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (జిఓఐ) యొక్క పాయకరావుపేట క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద మగ్గాలు, జాక్వార్డ్ లిఫ్టింగ్ పరికరాలు, సోలార్ లైటింగ్ యూనిట్లు, వ్యక్తిగత వర్క్ షెడ్ల ద్వారా 48.78 లక్షల రూపాయలు 87 మంది చేనేత నేత కార్మికులకు మొదటి విడతగా అందించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. నేషనల్ హ్యాండ్ లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నేత కార్మికులకు మిల్ గేట్ ధరలో 15 శాతం సబ్సిడీతో నూలును సరఫరా చేస్తుంది. 2024-25 గాను ఏటికొప్పాక లక్క బొమ్మలకు ఒక జిల్లా, ఒక ఉత్పత్తి (ఓడిఓపి) క్రింద జిల్లా కు జాతీయ స్థాయిలో అవార్డు వచ్చినట్లు తెలిపారు. చేనేత రంగ సమస్యలను ఏడాది లోగా పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తానని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. చేనేత మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించి, వృత్తిపరంగా చేనేతకు అంకితమైన కార్మికులను అభినందించారు. చేనేత ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు జిల్లా పరిపాలన చొరవ తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మాట్లాడుతూ గాంధీ జీ నాటి నుంచి చేనేత సామాజిక ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలుస్తుంది అన్నారు. యువత ఈ రంగం వైపు ఆకర్షితులవ్వాలని, చేతివృత్తులకు ప్రపంచంలో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను మరింత సద్వినియోగం చేసుకుని చేనేతకు పునర్జీవం ఇవ్వాలని అన్నారు. చేనేత సంఘ నాయకులు పప్పు రాజారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రాజాన సన్యాసి నాయుడు, చేనేత సంఘం నాయకుడు పొన్నగంటి అప్పారావు, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# పకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం

**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 07:** అనకాపల్లి డివిజన్, కసింకోట మండలం, సుందర పేట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో పకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వ్యవసాయ అధికారి స్వప్న మాట్లాడుతూ పకృతి వ్యవసాయం చేయడం వలన రైతుల తక్కువ పెట్టు బడి తో అధిక దిగుబడి సాధించవచ్చు అని, ఈ పకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వలన భూమి సారం పెరుగుతుందని, భూమి సారం పెరగడం వల్ల భూమిలో ఉన్న వానపాములు పెరిగి భూమి గుల్లపరుస్తుందని దీనివలన వానపాముల అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ పకృతి వ్యవసాయ పద్ధతులైన ఘనజీవమృతం, ద్రవ జీవమృతం పిఎండిఎస్ పద్ధతులు, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నిస్త్రం వంటి కషాయాలు వాడడం వలన పురుగులు, తెగులు నివారించవచ్చని వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యు పథకాలు రాయితీలు, అన్నదాత సుఖీభవ పథకం గురించి, ప్రతి రైతు కూడా ఈ పంట నమూనా తప్పనిసరిగా చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పశువుల డాక్టర్ దయన మాట్లాడుతూ పతి పశు వుకు గాను టీకాలు, నట్టల నివారణ గురించి పశువులకు వచ్చే వ్యాధుల గురించి వాటిని నివారణ చర్యలు గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి. రామకృష్ణ మాట్లాడుతూ పకృతి వ్యవసాయ పద్ధతులు, రైతులు పాటించడం వలన భూమి పాడవకుండా మరియు వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందని తెలియజేశారు. ఈ రసాయనిక ఎరువులు, రసాయనిక పురుగు మందులు వాడడం వలన మనుషులు అనారోగ్యాలకి గురవుతున్నారని, క్యాన్సర్ వంటి వ్యాధులు ఈ రసాయనిక ఎరువులు, రసాయనిక మందులు వాడడం వల్ల వస్తుందని, కావున రైతులందరూ ఈ పకృతి వ్యవసాయం పద్ధతులు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా పకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని, ఈ పకృతి వ్యవసాయ పద్ధతిలో రాజీలేని సూత్రాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ-ఎంఐఏఓ రంజిత మాట్లాడుతూ మైక్రో ఇరిగేషన్ ద్వారా 50% సబ్సిడీ పై స్ప్రింక్లర్ పైపులు, గొట్టం పైపులు సబ్సిడీ మీద ఉన్నాయని కావలసిన రైతులు ఒక ఎకరా భూమి, భూమి పాస్ పుస్తకాలు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ మీ దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సంప్రదించాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అధికారి శ్రీనివాసరావు, పకృతి వ్యవసాయ సిబ్బంది ఎంటి వెంకట, ఎం.సి.ఆర్.పి డి. రమణ, జి వెంకట అప్పారావు, ఎల్ 2 డి. వెంకటలక్ష్మి, ఎల్ 2 బి.వరలక్ష్మి, బి. ఆర్. సి ఓనర్ కే. అరుణ పకృతి వ్యవసాయ సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్, పకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలను పరిష్కారించిన తహసీల్దార్ సలీమా

**బాపట్ల, పెన్ సత్తా, ఆగష్టు 07:**
బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో గతంలో ప్రభుత్వ భూమిని 9 మంది రైతులకు సాగు చేసుకునేందుకు భూమిని అందజేసి రైతులకు పట్టాలు మంజూరు చేసింది. అప్పటి నుంచి రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇటీవల హద్దుల వద్ద రైతులకు సమస్య రావడంతో కొందరు రైతులు హద్దులు చూపించి సమస్యను పరిష్కారించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల తహసీల్దార్ ఎస్ కె సలీమా, సర్వేయర్ లక్ష్మి నారాయణ, సిబ్బంది పూండ్ల గ్రామంలో రైతులకు ఇచ్చిన భూములను పరిశీలించి రైతులకు ప్రధాన సమస్య అయిన హద్దుల సమస్యను పరిష్కారించారు. రైతులకు చెందిన పొలాల హద్దు రాళ్లు వేయించారు. రానున్న రోజుల్లో ఎటువంటి చిన్నపాటి సమస్య లేకుండా సమస్యను పరిష్కారించడంతో పాటు అధికారులకు గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తహసీల్దార్ సలీమా మాట్లాడుతూ బాపట్ల పట్టణ మరియు మండల ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటే సంబందిత శాఖ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కారిస్తానని అన్నారు.



# ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే స్టాండింగ్ కమిటీ సమావేశం

## రైల్వే వ్యవస్థ అభివృద్ధికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన కమిటీ సభ్యులు

న్యూ దిల్లీ, ఆగస్టు 07: కేంద్రంగా పార్లమెంట్ భవనంలో గురువారం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే వ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు మీద స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. రైల్వే వ్యవస్థ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాల పై చర్చలు జరిగాయాని, ప్రధానంగా రైలు మార్గాల్లో నిర్మిస్తున్న సొరంగాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జులు, రోడ్ అండర్ బ్రిడ్జులు నిర్మాణం, నిర్వహణ గురించి, 2025-26 సంవత్సరానికి సంబంధించి రైల్వే శాఖకు సమర్పించిన గ్రాంట్ సిఫార్సుల గురించి మరియు రైల్వే స్టేషన్లలో ప్రజలకు అందుబాటులో ఉండే సదుపాయాల గురించి కమిటీ సభ్యులతో, రైల్వే ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.



# పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత



**బాపట్ల, పెన్ సత్తా, ఆగష్టు 7:-**
బాపట్ల పట్టణంలోని రైలు పేట పార్క్ వద్ద ఉన్న మునిసిపల్ ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్,లక్ష్మిరాజ్యం దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం భోజనం ప్లేట్లను అందజేశారు. అదే విధంగా పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ ఇంటి వద్ద ఉన్న మునిసిపల్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన భోజనం ప్లేట్లు మరియు పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లను అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్,కోశాధికారి కొత్త సుబ్బారావు,సీనియర్ సభ్యులు ఈ హరిబాబు,బూర్లే రామ సుబ్బారావు,జె వి కృష్ణ రావు,కొల్లపూడి ఉపేంద్ర గుప్తా,షేక్ మస్తాన్ వలి,వి ఎల్ పీ కుమార్,తాళ్లూరి మల్లికార్జున రావు,ఎస్ రమేష్ బాబు,పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్,లీలావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదో ఏడాదీ.. జీతం తీసుకోని ముకేశ్ అంబానీ

ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 2025 ఆర్థిక సంవత్సరంలోనూ జీతం తీసుకోలేదు తాజాగా సంస్థ విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇలా ముకేశ్ అంబానీ జీతం తీసుకోకపోవడం వరుసగా ఇది ఐదో ఏడాది కావడం విశేషం. కరోనా, ఆర్థిక రంగం ఢీలా పడటంతో 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ముకేశ్ అంబానీ జీతం తీసుకోకుండా పనిచేస్తున్న విషయం తెలిసిందే. అయితే అంతకుముందు మాత్రం 2008-09 నుంచి 2019-20 వరకు ఏటా రూ.15 కోట్లు తీసుకుంటూ వచ్చారు. కానీ కరోనా నేపథ్యంలో 2020-21 నుంచి జీతాన్ని తీసుకోబోనని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికీ అదే నిర్ణయానికి కట్టుబడి వరుసగా ఐదో ఏడాది కూడా జీతం తీసుకోలేదు. ఇక ముకేశ్ అంబానీ 103.3 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే 18వ కుబేరుడిగా కొనసాగుతున్నారు. మరోవైపు ముకేశ్ అంబానీ ముగ్గురు పిల్లలు ఇషా అంబానీ పిరమల్, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీలు 2023 అక్టోబర్‌లో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా బోర్డులో చేరిన విషయం తెలిసిందే. వారు కూడా జీతాలు తీసుకోవడం లేదు. బోర్డు సమావేశాలకు హాజరైనప్పుడు ఫీజులు మాత్రం చెల్లిస్తారు. అలాగే సంస్థ లాభాలపై కమీషన్‌నూ తీసుకుంటారు. వారు 2025 ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కొక్కరు సిట్టింగ్ ఫీజుగా రూ.6 లక్షలు, కమీషన్‌గా రూ.2.25 కోట్లు అందుకున్నారు.

అంతకు ముందు ఏడాది 2024 ఆర్థిక సంవత్సరంలో వారు ఒక్కొక్కరు రూ.కోటి కమీషన్ పొందారు. ఇక ముకేశ్ అంబానీ బంధువులైన నిఖిల్, హితల్ మేస్వానీ 2025 ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కరు రూ.25 కోట్లు అందుకున్నారు. అందులో రూ.7.28 కోట్లు జీతం, ప్రోత్సాహకాలు కాగా, రూ.44 లక్షలు రిటైరల్ బెనిఫిట్స్, రూ.17.28 కోట్లు కమీషన్‌గా అందుకున్నారు. ఇక ఆగస్టు 2023లో బోర్డు నుంచి వైదొలిగిన నీతా అంబానీకి సంబంధించిన వివరాలు 2025 ఆర్థిక సంవత్సరంలో కనిపించలేదు.

# రోజూ పచ్చి కొబ్బరిని తింటే చాలా లాభాలు..

పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పచ్చి కొబ్బరిలో అనేక పోషకాలు ఉంటాయి. పచ్చి కొబ్బరిని రోజువారి ఆహారంలో భాగం



చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పచ్చి కొబ్బరిలో ఉంటాయి. పచ్చి కొబ్బరిని తింటే పలు వ్యాధులు నయం కూడా అవుతాయని అంటున్నారు. పచ్చి కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో మాంగనీస్, కాపర్, సెలీనియం, ఐరన్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. పచ్చి కొబ్బరిలో ఉండే మాంగనీస్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే పిండి పదార్థాలు, ప్రోటీన్లను జీర్ణం చేయడంలో శరీరానికి సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ ఉంటాయి. వీటిని లివర్ నేరుగా గ్రహిస్తుంది. దీంతో శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శారీరక శ్రమ చేసే వారికి, వ్యాయామం చేసేవారికి శక్తి వెంటనే లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ ఉత్సాహంగా పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ కొబ్బరిని తింటే మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్ పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పచ్చి కొబ్బరిలో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో మోనో లారిన్ అనే సమ్మేళనంగా మారుతుంది. మోనో లారిన్ యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఈ కొబ్బరిలో ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు థర్మో జెనెసిస్ అనే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చయి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. దీన్ని తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా పచ్చి కొబ్బరిని రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

# అమరాంథ్ గింజల గురించి మీకు తెలుసా..?

ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటున్నారు. పోషకాలు కలిగిన ఆహారాలను తింటున్నారు. అయితే వాస్తవానికి మనం తింటున్న పోషకాహారాలు కొన్నే. ఇంకా మనకు తెలియని ఎన్నో పోషకాహారాలు ఉన్నాయి. వాటిల్లో తోటకూర గింజలు కూడా ఒకటి. వీటినే అమరాంథ్ గింజలు లేదా రాజ్ గిరా విత్తనాలు అని కూడా పిలుస్తారు. ఈ గింజల గురించి చాలా మందికి తెలియదు. కానీ ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తరచూ ఈ గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మధ్య, దక్షిణ అమెరికాలలో కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ గింజలను ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. ఇవి మన ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. ఈ గింజలను రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. తోటకూర గింజలను తరచూ తినడం వల్ల వృక్ష సంబంధమైన ప్రోటీన్లు లభిస్తాయి. నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లను పొందవచ్చు. ఈ గింజల్లో అనేక రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. లైసీన్ అనే అమైనో యాసిడ్ ఈ గింజల్లో అధికంగా ఉంటుంది. ఇది కండరాలకు శక్తిని అందిస్తుంది. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. బద్దకం పోతుంది. శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను ఈ గింజల ద్వారా పొందవచ్చు. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక తోటకూర గింజలను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. ఈ గింజల్లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. దీంతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చురుగ్గా ఆలోచిస్తారు. అలాగే శరీర మెటబాలిజం కూడా మెరుగు పడుతుంది. ఈ గింజల్లో ఉండే మెగ్నిషియం శరీరంలో



నాడుల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ గింజలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. తోటకూర గింజల్లో ఫాస్ఫరస్ సైతం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. తోటకూర గింజల్లో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకలను దృఢంగా మారుస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ గింజలను రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు కూడా ఈ గింజలను తినవచ్చు. దీంతో ఎలాంటి అలర్జీలు రావు. ఈ గింజల్లో ఫినోలిక్ సమ్మేళనాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ గింజలను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా తోటకూర గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూఒక గ్లాస్ మజ్జిగను తాగండి..

ఒకప్పుడు చాలా మంది ఇళ్లలో కచ్చితంగా ఆవులు లేదా గేదెలు ఉండేవి. దీంతో అందరి ఇళ్లలోనూ పాలు, పెరుగు, మజ్జిగ, నెయ్యికి లోటు ఉండేది కాదు. ఆయా ఆహారాలను మన పూర్వీకులు, పెద్దలు అధికంగా తినే వారు. అందుకనే వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. అయితే ఇప్పుడు చాలా మంది వాటిని తీసుకోవడం లేదు. కనీసం భోజనం చివర్లో పెరుగు లేదా మజ్జిగతో కూడా తినడం లేదు. కానీ ఈ ఆహారాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో లాక్టిక్ యాసిడ్ అనే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కనుక రోజూ భోజనం చేసిన తరువాత కనీసం ఒక పూట అయినా సరే మజ్జిగను తాగాలని పోషకాహార నిపుణులు, ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మజ్జిగను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని, దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

మజ్జిగను చక్కని ప్రో బయోటిక్ ఆహారంగా చెబుతారు. అందువల్ల దీన్ని తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మజ్జిగను తాగడం వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మజ్జిగ మన శరీరానికి చలువ చేస్తుంది. శరీరంలో ఉన్న వేడిని తగ్గిస్తుంది. అందువల్ల జ్వరం వచ్చిన వారు తగ్గితే ఉష్ణోగ్రత అదుపులో ఉంటుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

# క్యురేటర్‌తో గంభీర్ వార్, సిరాజ్‌కు ఫైన్




## కపిల్ శర్మ కెఫెపై కాల్పులు..

ప్రముఖ హిందీ హాస్య నటుడు కపిల్ శర్మ కెఫెపై దుండగులు మరోసారి కాల్పులు తెగబడ్డారు. కెనడాలోని ఆయన నడుపుతున్న కప్స్ కెఫె పై గురువారం కొందరు తుపాకులతో కాల్పులు జరిపారు. కారులో వచ్చి.. కెఫెకు సమీపంగా వెళ్తూ దాడికి పాల్పడిన వీడియో నెట్టింట వైరలవుతోంది. నెల రోజుల వ్యవధిలోనే ఇది రెండో కాల్పుల ఘటన. ఇది తమ పనే అని గ్యాంగ్‌స్టర్ గోల్డీ ధిల్లాన్ ఆన్‌లైన్ పోస్ట్ ద్వారా వెల్లడించాడు. 'జై శ్రీరాం. అందరికి రామ్ రామ్. సర్రేలోని కపిల్ శర్మ కెఫెపై ఈరోజు జరిగిన కాల్పుల దాడి మా పనే. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు అనుబంధంగా పని చేసే గోల్డీ ధిల్లాన్ గ్యాంగ్ ఈ ఘటనకు పాల్పడింది. మేము కపిల్‌కు ఫోన్ చేశాం. కానీ, అతడు ఫోన్ ఎత్తలేదు. అందుకే చర్యగా అతడి కెఫెపై కాల్పులు జరిపాం. ఇప్పటికీ కూడా మా ఫోన్ ఎత్తకుంటే.. ఈసారి ముంబైలో విధ్వంసం సృష్టిస్తాం' అని పోస్ట్ పెట్టారు. కాల్పుల వార్త తెలియగానే కప్స్ కెఫెకి చేరుకున్న సర్రే పోలీస్ సర్వీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.జూలై నెలలో కెనడాలో కపిల్ కప్స్ కెఫెను ప్రారంభించారు. కెఫెన్ తెరిచిన కొన్నిరోజులకే సిబ్బంది లోపల ఉండగానే ఉదయం 1:50 సమయంలో పలుమార్లు కాల్పులు జరిపారు దుండగులు. కెఫె కిటికీలపై పది బుల్లెట్ రంధ్రాలు ఏర్పడ్డాయి. అయితే.. అదృష్టవశాత్తూ ఆ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు. 'ది కపిల్ శర్మ షో'తో పాపులర్ అయిన కపిల్ హీరోగాను వెండితెరపై మెరిశాడు. క్రూ, ఫిరంగీ, ట్యూబ్‌లైట్, కిస్ కిస్కో ప్యార్‌కరూన్ వంటి బాలీవుడ్ చిత్రాల్లో నటించాడీ కామెడీ కింగ్.







అండర్సన్- తెండుల్కర్ టెస్టు సిరీస్ క్రికెట్ ఫ్యాన్స్‌కు ఫుల్ మాజానిచ్చింది. టీమ్ఇండియాలో దాదాపు అందరు ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో టీమ్ఇండియా సత్తా చాటింది. అలా ఆద్యంతం ఆసక్తిగా సాగిన ఈ సిరీస్‌ను భారత్ 2-2తో సమం చేసుకుంది. మైదానంలో రసవత్తర పోరాటాలు, థ్రిల్లింగ్ మ్యాచ్‌లు కావల్సినం వినోదం పంచాయి. అయితే ఇవన్నీ అటుంచింతే, ఈ సిరీస్‌లో ఎంటర్టైన్మెంట్‌తోపాటు వివాదాలు జరిగాయి. అందులోనూ కొన్ని వినోదం పంచగా, మరికొన్ని క్రికెట్ క్రీడా స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ఉన్నాయి. మరి అవేంటో చూద్దాం! గతంలో భారత్- ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు సిరీస్‌లను 'పటౌడీ ట్రోఫీ' అని పిలిచేవారు. కానీ ఆ సిరీస్‌ను ఇప్పుడు అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీగా మార్చారు. అయితే దీని వల్ల వివాదం చెలరేగింది. సునీల్ గావస్కర్, ఫరూక్ ఇంజనీర్ కూడా ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిర్ణయాన్ని ప్రశ్నించారు. వాస్తవానికి, పటౌడీ కుటుంబానికి భారత్-ఇంగ్లాండ్ క్రికెట్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇఫ్తికార్ అలీ ఖాన్ పటౌడీ, అతని కుమారుడు మన్సూర్ భారత్‌కు కెప్టెన్లుగా వ్యవహరించారు. అలాగే చాలా కాలం పాటు ఇంగ్లాండ్‌లో కౌంటీ క్రికెట్ కూడా ఆడారు. ఇఫ్తికార్ కూడా ఇంగ్లాండ్ జట్టుకు ఆడాడు.లార్డ్స్ టెస్ట్‌లో టీమ్ఇండియా ఓటమి తర్వాత, డ్యూక్స్ బంతి నాణ్యత గురించి ప్రశ్నలు తలెత్తాయి. దీని తర్వాత టీమ్ఇండియా మేనేజ్?మెంట్ ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్?కు కూడా ఫిర్యాదు చేసింది. 30- 35 ఓవర్లపాటు ఉండాల్సిన రెండో బంతి కేవలం 10ఓవర్లలోనే చెడిపోయిందని భారత్ ఫిర్యాదులో పేర్కొంది. దీంతో భారత్ నష్టపోయినట్లు తెలిపింది. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 22 పరుగుల తేడాతో ఓడింది.ఈ సిరీస్‌లో మూడో టెస్టు మ్యాచ్ చరిత్రాత్మక లార్డ్స్ మైదానంలో జరిగింది. మ్యాచ్‌లో మూడో రోజు అటలో చాలా నాటకీయ పరిణామాలు జరిగాయి. ఆ రోజు ఆట ముగిసే ముందు, టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఇంగ్లీష్ ఓపెనర్ జాక్ క్రాలే మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇంగ్లాండ్ మూడో రోజు ఆట చివర్లో సమయం వృథా చేశాడు. దీంతో ఇంగ్లాండ్ ఆ రోజు ఒకే ఓవర్ బ్యాటింగ్ చేసింది.ఓవల్ టెస్ట్ జూలై 31న ప్రారంభమైంది. కానీ మ్యాచ్ ప్రారంభమయ్యే ముందు, ఓవల్ పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్, కోచ్? గౌతమ్ గంభీర్‌తో వాగ్వాదానికి దిగాడు. జూలై 29న టీమ్ఇండియా ప్రాక్టీస్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌లో క్యూరేటర్ లీ ఫోర్టిస్, భారత ప్లేయర్లను పిచ్?కు ఉండాలని కోరారు. ఇది గంభీర్?కు కోపం తెప్పించింది. తాము స్పైక్స్ షూ లు ధరించలేదని, అయినా అలా ఎలా అంటారని గంభీర్ వాగ్వాదం పెట్టుకున్నాడు.టీమ్ఇండియా బౌసర్ మహ్మద్ సిరాజ్?కు ఈ సిరీస్‌లో భారీ ఫైన్ పడింది. లార్డ్స్ టెస్టులో మ్యాచ్ నాలుగో రోజు ఇంగ్లాండ్ బ్యాటర్ బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత సిరాజ్, సెలబ్రేషన్స్? కాంట్రవర్సీ అయ్యింది. అతడు సంబరాలు జరుపుతున్న తీరును ఐసీసీ కూడా తప్పుబట్టింది. దీంతో ప్రవర్తనా నియమావళి 2.5 ప్రకారం అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది.

## మేము బాగానే ఉన్నాం



సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీవల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.



## నిధి అగర్వాల్ ఆగ్రహం

పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి నిధి అగర్వాల్ నటించిన తాజా చిత్రం హరిహర వీరమల్లు. ఈ చిత్రంలో పెర్ఫార్మెన్స్‌కు ప్రాధాన్యం ఉన్న కథలో మెరిసింది. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించడమే కాకుండా తన నటనతో మెప్పించింది. ఈ సినిమా రిలీజ్ తర్వాత కొన్ని వర్గాలు ఈ మూవీని ట్రోల్ చేయడం, ఈ చిత్రానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయడంపై ఆమె తాజాగా స్పందించారు. నిధి అగర్వాల్ తన మూడేళ్ల సమయాన్ని హరిహర వీరమల్లు సినిమా కోసం త్యాగం చేశారు. ఈ సినిమా ప్రారంభమైన తర్వాత మూడు కరోనా లాక్ డౌన్స్ రావడం, అలాగే పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లడం వల్ల సినిమా షూటింగ్ వాయిదా పడింది. అయితే ఈ సినిమా కోసం మరే సినిమాను ఒప్పుకొకుండా వెయిట్ చేసింది. పలు ఆఫర్లను వదులుకొని ఈ సినిమాను కంప్లీట్ చేసింది. అలాగే నిర్మాత అనుమతితో ది రాజాసాబ్ చిత్రంలో నటించింది. హరిహర వీరమల్లు సినిమాపై జరిగిన ట్రోలింగ్, నెగిటివిటీ గురించి మాట్లాడుతూ.. ఈ రోజుల్లో ఏ సినిమా వచ్చినా ప్రతీ ఒక్కరు నెగిటివిటి చేస్తున్నారు. సోషల్ మీడియాలో వర్క్ కావాలంటే నెగిటివ్‌గా కామెంట్ చేయాల్సిందే. సోషల్ మీడియాలో నెగిటివ్ పోస్టులు పెడితేనే చూస్తారు. పాజిటివ్ పోస్టులు పెడితే ఎవరూ చూడరు. అందుకే హరిహర వీరమల్లు సినిమానే కాకుండా ఇతర సినిమాలు కూడా ఈ ప్రతికూలతను ఫేస్ చేస్తున్నాయి. దానిని పెద్దగా పట్టించుకోవద్దు అని నిధి అగర్వాల్ అన్నారు. అయితే సోషల్ మీడియాలో నెగిటివిటిని తప్పిస్తే.. హరిహర వీరమల్లు సినిమాపై ప్రేక్షకులు అమితంగా ప్రేమను కురిపించారు. సోషల్ మీడియాలో ఓ ఎజెండా, ఓ దురుద్దేశంతో చేసిన ప్రచారాన్ని ఈ సినిమా బలంగా తిప్పికొట్టింది. అన్ని సమయాల్లో దుష్ప్రచారం వర్క్ కాదని మా సినిమా నిరూపించింది అని నిధి అగర్వాల్ పేర్కొన్నారు.

## భారీగా ప్రారంభమైన అడ్వాన్స్ బుకింగ్స్!



సినీ ప్రేమికులు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన భారీ చిత్రం 'కూలీ' చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 14న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల అవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు హృతిక్ రోషన్ – జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రూపొందిన 'వార్ 2' కూడా విడుదల కానుండటంతో, బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొనబోతోంది. అయితే కూలీ చిత్రంలో స్టార్ నటీనటులు నటిస్తుండడంతో మూవీపై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 'కూలీ' చిత్రానికి అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే కేరళ ,కర్ణాటక రాష్ట్రాల్లోని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. ఆగస్టు 14 ఉదయం 6 గంటలకు ఫస్ట్ షో వేయనున్నారు. తమిళనాడులో మాత్రం గతంలో జరిగిన కొన్ని ఘటనల నేపథ్యంలో తెల్లవారుజాము షోలు నిషేధించబడ్డాయి . దీంతో అక్కడ ఫస్ట్ షో ఉదయం 9 గంటలకు మాత్రమే ప్రారంభమవుతుంది. సెన్సార్ బోర్డు 'కూలీ'కి ఏ' సర్టిఫికెట్ మంజూరు చేసింది. దీనివల్ల తమిళనాడు లో అనేక థియేటర్లు 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు కలిగిన ప్రేక్షకులను చిత్ర ప్రదర్శనకు అనుమతించకూడదని స్పష్టంగా ప్రకటించాయి.'కూలీ'కి ఎటువంటి కట్స్ లేకుండా సెన్సార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అక్కడ ఫస్ట్ షో భారత కాలమానం ప్రకారం ఉదయం 5 గంటలకు (స్థానిక సమయం 12:30 ప్రదర్శించనున్నారు. దుబాయ్ లో ఉదయం 9:30 గంటలకు మొదటి షోలు మొదలవుతాయి. అక్కడ త్వరలో మరిన్ని షోలు జోడించే అవకాశం ఉంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఇప్పటివరకు 'కూలీ' ప్రీ-సేల్స్ ద్వారా 2 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసింది. ఇందులో ఉత్తర అమెరికా నుంచే 1.3 మిలియన్ డాలర్లు సాధించింది. అక్కడ ఇప్పటికే 50,000 టికెట్లు అమ్ముడవడం విశేషం.ఈ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, శ్రుతి హాసన్, సాబిన్ షాహిర్ లాంటి స్టార్ నటులు నటించారు. దీంతో సినిమా మీద ఉన్న అంచనాలు మరింత పెరిగాయి. కూలీ చిత్రం కోలీవుడ్ చరిత్రలో 1000 కోట్ల క్లబ్ లోకి ఎంట్రీ ఇస్తుందా అన్నదానికి సమాధానం రావాలంటే కొన్ని రోజులు వేచి చూడాలి.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com